ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-5                                        తేదిః 22.9.2014.

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సోమవారం గవర్నర్ పాటు 46వ అహోబిల మఠాధిపతి శ్రీవన్ శఠగోప శ్రీరంగనాథ యతీంధ్ర మహాదేశికన్‌ను ఆయన తిరునక్షత్రాన్ని (పుట్టినరోజు) పురస్కరించుకొని హైదరాబాద్‌లోని అహోబిల మఠంలో కలిసి ఆశిస్సులు పొందారు. ఈ సందర్భంగా మఠాధిపతి ముఖ్యమంత్రిని అహోబిలం వచ్చి మఠాన్ని దర్శించుకొని నరసింహస్వామి ఆశిస్సులు పొందాలని సూచించారు. తనను కలిసిన ముఖ్యమంత్రిని, గవర్నర్‌ను, హైదరాబాద్‌లో అహోబిల మఠం నిర్మాణం కొరకు ఎకరం స్థలం కేటాయించాలని మఠాధిపతి కోరారు. మఠాధిపతి కోరికకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-6                                        తేదిః 22.9.2014.

దసరా, బతుకమ్మ పండుగలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 28వ తేదినే జీతాలు చెల్లించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం